



అబ్బో.... యిది జరిగి చాలాకాలమయింది. యిప్పటికప్పుడే పదిహేను సంవత్సరాలయింది. జరిగి చాలా కాలమయినా నాకు బాగానే గుర్తుంది. ఎందుకంటే నేనో ముఖ్యమయిన నిర్ణయం తీసికొన్న రోజది. అటువంటి పిల్ల దొరికేవరకూ పెళ్ళి చేసుకోనని నేనానాడు నిర్ణయించుకొన్నాను. దానికే కట్టుబడ్డానుకూడా.

నా మనసునందుకు పురికొల్పిన సంఘటన యిప్పుడు గుర్తురావలసిన అవసరములేదు. కానీ యీ చలిలో పొద్దుటే లేచి, చలికి రగ్గుని ఒంటికి చుట్టుకొంటూ తెల్లవారిందో లేదో చూద్దామని ఆ పార్కువైపున్న కిటికీని తెరిచాను. అప్పుడు కన్పించాడు ఆ పార్కులో ఒకవ్యక్తి. నల్లని పాంటు, తెల్లని షర్టు వేసి కొని చేతులు కట్టుకొని ఒక బెంచీలో కూర్చొని వున్నాడు. అప్పుడే హఠాత్తుగా గుర్తొచ్చింది పదిహేనేళ్ళనాటి ఆ సంఘటన.

అవి పాకిస్తాన్ యుద్ధపురోజులు. ఎక్కడెక్కడి సైనికులూ, అధికారులు యుద్ధానికి తరలిపోతున్నారు. ఒక విధంగా భారత ప్రజ అందరూ ఒక రకమయిన ఉద్వేగంతో వున్నారు. అంతకుముందే చైనా యుద్ధంలో పొందిన అవమానం గుర్తుకు తెచ్చుకొంటున్నారు. మరోపక్క లాల్‌బహదూర్ మీద అపారమయిన నమ్మకంతో వున్నారు. అప్పట్లో నాకు ఉద్యోగం సద్యోగంలేదు. యిలా యీ కిటికీ చువ్వలు పట్టుకొనిచూస్తూ కూర్చోవడమో. లైబ్రరీలో గడపడమో లేకపోతే అన్నంతిని నిద్రపోవడమో అంతే.

ఆరోజు ఉదయాన్నే ఇలానే కిటికీలోంచి పొగ మంచులోకి చూస్తూంటే దూరంగా పార్కులో ఒక జంట చాలా దగ్గరగానడుస్తూ ఒకబెంచీ దగ్గరకు చేరుకున్నారు. భారత దేశంలో యిటువంటి 'సీన్సు' తక్కువ. అందులోనేనా కుర్రవాణ్ని. వాళ్ళు ఏం మాటాడుకుంటారో వినాలనే కుతూహలం నన్ను తొలిచింది.

ట్రిప్‌నోటో పెట్టుకుని వారక్కడ ఉన్నారని తెలీనంత చల్లగావెళ్ళి వారిమాటలు విని పించేంత దూరంలోఉన్న మరో బెంచీమీద కూర్చున్నాను. నా దృష్టిమాత్రం నాతోతీసుకు వెళ్ళిన పేపరుమీద ఉంది, చెవులూ మనస్సూ వారిద్దరిమీదే. వారికీ నాకూ మధ్య దట్టంగా బోగన్‌విల్లాతీగె. వారు నన్ను చూడలేదు.

ఆమె మాటిమాటికి వెక్కుతుండడాన్నిబట్టి ఎందుకో ఏడుస్తున్నదని ఊహించుకొన్నాను.

**అక్కడ నా భార్య ఎదురుచూస్తూ వుంటుంది. ఆ వుద్దేశంతోనే తెల్లవారుఝామునేలేచి. బయల్దేరుతూ కిటికీలోంచి పార్కులోకి చూశాను అలవాటుకొద్దీ. అపుడే కన్పించాడు నల్లని పాంటూ, తెల్లని షర్టూ వేసికొనివున్న ఆ వ్యక్తి హఠాత్తుగా నాకు గతం గుర్తొచ్చింది**

అతడు ఓదారుస్తున్నాడు.

"నాకు భయంగాఉంది ..భయంగా ఉంది" అన్నదామె.

"ష.. భయమెందుకు నేను యుద్ధభూమికి దూరంగాఉండే ఉద్యోగిని మాత్రమే. నాకేం జరగదు. జరిగినా నాకు భయంలేదు.... నాకూ, మృత్యువంటే భయంలేదు".

ఓహో! ఇతడు 'మిలిటరీమనిషి' కాబోలు. నాకు సంతోషం వేసింది. తెలుగునాడులో కూడా యుద్ధభూమికి వెళ్ళగలవారున్నారు కొందరు

ఆమె కెవ్వున కేకవేసింది. "అలాగనకు. మృత్యువనే మాట వింటేనే నాకుభయంగా ఉంది." ఆమె మళ్ళీ ఎక్కిళ్ళు మొదలు పెట్టింది.

"పెళ్ళయ్యాక వెడుదువుగాని, అన్నా విన లేదు నువ్వు. నాకు అర్థమవుతోంది, నువు పెళ్ళెందు కొద్దొన్నావో." అన్నది.

"ఛ.. ఛ పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు. యిప్పుడీ తొందరలో, యీ ఉద్వేగంతో పెళ్ళి ఆనందంగా ఎలా చేసుకొంటాం? సదాపు కయితే ఏడుజన్మలు గుర్తుండేలా బహుచక్కగా చేసుకోవచ్చు. సరేనా?"

ఆమె సిగ్గుపడ్డట్టుంది. టాపిక్ మార్చింది.

"మళ్ళీ ఎప్పుడు రావటంచెప్పు" ముగ్ధంగా అడిగింది

"సరిపోయింది ఏ మాట ఒకటోసారో నువ్వడగటం నే చెప్పటం. యుద్ధం ఎంత త్వరలో అయితే అంత త్వరలో వస్తాను. సరేనా"

"నువ్వెళ్ళకపోతేనేం?"

"అబ్బా చంపుతున్నావ్ నన్ను. యిదేమన్నా సినిమా ప్రయాణమనుకొన్నావా? వెళ్ళటమా, వద్దా. మనమే నిర్ణయించుకోవడానికి" నవ్వాడతను.


"నేనింత బాధపడిచస్తుంటే నీకు నవ్వేలా వస్తుంది"

"నిన్నుచూసి" దగ్గరగాతీసికొని వుంటాడు ఆమెను.

"చాల్లే సంబరం" ఆమె కూడా ఒదిగి పోయే వుంటుంది.

"ఓహో! భలే ప్రేమికులు" అనుకున్నాను నేను. అతనికోసం ఎంత తాపత్రయపడుతోంది. నిజంగా వీరిద్దరూ భార్యాభర్తలయ్యాక చాలా సుఖపడతారు

అతడు క్షేమంగా తిరిగిరావాలని, వారిద్దరూ సుఖంగా సంసారం చేయాలని నా మనసు కోరుకొంది. అప్పుడే అనుకున్నాను. నేను



కూడా ఆమెవంటి సుకుమారమయిన స్త్రీనే పెండ్లాడాలని.

నవ్వుకొన్నాను. కనీసం ఆ యువతిని చూడనైనా లేదు. నా ఆలోచనలనిండా ఆమెనిండింది.

వారిద్దరూ కొంచెం 'రిలాక్స్' అయినట్లున్నారు. యిపుడు నవ్వుకొంటూ మాటాడుకొంటున్నారు.

"నువ్వీ నల్లపాంటూ తెల్లషర్టూ మాత్రం మార్చవన్నమాట. ఎన్నిసార్లు బట్టలుకొన్నా రంగులుమాత్రం మార్చవేం?"

అతడన్నాడు. "నాకెందుకో యివేయిష్టం నా జీవితం రెండు రకాల డ్రస్సుల్లోనే తెల్లారిపోతుందేమో. ఒకటినల్లపాంటూ తెల్లషర్టూ. రెండు ఖాకీ డ్రస్సు"

"మళ్ళీ నీ గొడవలో కొచ్చావ్. మళ్ళీ అమ్మ చూస్తుంటుంది నా కోసం. వెడుతున్నాను"

"వెడుదువుగాన్లేవోయ్. మధ్యాహ్నం వెళ్ళిపోతున్నాన్నేను. నీ కబుర్లే కాలక్షేపం బిటానీలు నా కిక్కడ" అన్నాడు.

"అలాగేం కాదు. నేవెళ్ళాలి. అన్నట్లు యిదిగో! మర్చిపోయాను. నీ కోసం మేజోళ్ళు అల్లాను. నల్లటివి.... నీ పాంటుకిమాచ్" చివరి మాటలు వెక్కిరింపుగా అన్నది.

"అవునూ వెళ్ళేటప్పుడు ఒక్కమంచి మాటచెప్పకూడదూ?" అనడిగింది.

"చెప్పనా! ఐ లవ్ యూ" అన్నాడతడు. "మరినువ్వో?" ఆమె అతడిచెవి దగ్గర గొణిగివుంటుంది. నవ్వుకున్నారిద్దరూ.

బ్రష్ నోట్లో ఉందన్న విషయంకూడా మర్చిపోయాను నేను. పెదాలచుటూ పేస్ట్ తెల్లగా ఎండిపోయింది. సూర్యుడు యింకొంచెం పైకివచ్చాడు. పొగమంచు విడిపోయింది. నేను వారిగురించే ఆలోచిస్తున్నాను. నిజంగా ప్రేమిస్తున్న వారొకరు యీ లోకంలో ఉన్నారన్న ఆలోచన ఎంత సుఖాన్నియిస్తుంది. అతడింకెంత తృప్తితో యుద్ధానికి వెడతాడోగదా!

నా ఆలోచనల్లో నేనుండగానే ఆమె వెళ్ళిపోయినట్లుంది. చేతిలోని పేపరుకింద పడేసినట్లుపడేసి వంగి అటుపక్కకి చూశాను అతడింకా కూర్చునేవున్నాడు. నల్లపాంటూ, కాళ్లు కన్పిస్తున్నాయి. ఆమె నెలగూ చూడలేదు. అతడినయినా చూద్దామన్పించింది నాకు. నెమ్మదిగాలేచివెళ్ళి గేటు దగ్గర నిలబడ్డాను.

కాసేపటికి అతను వచ్చాడు హుందాగా.... అదృష్టవంతుడు. అటువంటి ప్రేయసి దొరికినందుకు యుదమవగానే రెక్కలు కట్టుకొనివాలి ఆమెను పెండ్లాడతాడు. అతడినిచూచి సంతోషపడ్డాను



నరముల బలహీనత,
గుప్తరోగములకు ఉత్తమ
చికిత్స. సుఖదాంపత్య
జీవితమునకు, సుఖదీర్ఘ
చర్మవ్యాధులకు సంప్రదిం
చండి. 40 సం॥ల అను
భవంగల ప్రఖ్యాత సెక్స్
వైద్యులు

Dr. B. H. HANUMANTHA RAO
(Govt. Regd.)

ఆశా క్లినిక్
విజయ టాకీసువద్ద, విజయవాడ-2.



DIRECT FINAL (ONE SITTING)
B.A/B.Com; M.A/M.Com.
MBA/DBA/AIBM.
B.Ed/LAW/Ph.D.
Postal/oral Tution __ Prospectus Rs.3/-
PRASAD COMMERCE COLLEGE
(RECOGD)
Guntur-6 (A.P.) Phone:-25520




## గురి

అడవిలో పోతున్నాడు అనంతం చెట్ల కొమ్మలకి సుద్దముక్కతో మున్నాయి. మధలలో గుచుచ్చుకున్న బాణాలు కనపడ్డాయి

దారి పొడుగునా అనేకం కనబడ్డాయి వస్తూ వస్తూ ఆ వేటగాడి గురిని అభినందించ కుండా వుండలేకపోయాడు.

కొంత దూరం పోయేసరికి ఆ వేటగాడు కనపడ్డాడు. అతను బాణం గురిచూసి వదిలి అది చెట్టు కొమ్మకి తగిలాక, అక్కడ సుద్దముక్కతో గుండ్రంగా గుర్తు పెడు తున్నాడు.

–కిషన్ (హైద్రాబాద్)


బైద్యనాథ్ వారి సమర్పణ

బైద్యనాథ్
మాదీఫల
రసాయనము



సదుపాయకరమైన 60 మి. లీ. మరియు 200 మి. లీ. ప్యాకింగులలో అన్ని మందుల దుకాణములలో లభించును.

శ్రీ బైద్యనాథ్ అయుర్వేద భవన్ లిమిటెడ్ ప్రపంచమునందలి అతి పెద్ద ఆయుర్వేద ఔషధ నిర్మాణ సంస్థ నేడు ప్రజాసేవలో

"బైద్యనాథ్ మాదీఫల రసాయనము"ను

ప్రవేశ పెట్టుచున్నారు. అజీర్ణము, అగ్నిమాంద్యముల యందు మరియు పైత్యవికారము, వాంతులయందు అత్యుత్తమముగా పనిచేసి జీర్ణశక్తిని పెంపొందించుటలో మేటి అయిన రుచికరమైన ఔషధము.

విక్రయకేంద్రము 21-7-802, హైకోర్టుఎదురుగా హైదరాబాద్-2
ఫోన్ నెం : 47068

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్

బైద్యనాథ్ ప్రాచీన ఆయుర్వేద గ్రంథములననుసరించి 700 రకముల ఆయుర్వేద ఔషధములు కలకత్తా, పాట్నా, ఝాన్సీ, అలహాబాద్ మరియు నాగపూరులలోని 5 కర్మాగారములలో అత్యంత అధునాతన పద్ధతిలో తయారుచేయబడు చున్నవి.

బైద్యనాథ్ ఔషధాలు 800 విక్రయశాలలు మరియు 60,000 ఏజన్ ఔషధ విక్రేతలద్వారా భారతదేశమంతటా లభి

INTERMARK/MPR 18T


ఆ తరువాత నెలరోజులకి నాకు ఉద్యోగం దొరకటం, ఆ తర్వాత సంవత్సరానికే నన్ను పెంచి పెద్దచేసిన, నా ఒక్కగానొక్క బంధువు, నా మేనత్త మరణించటం, నేను నా ఉద్యోగపు టూరువెళ్ళి స్థిరపడటం జరిగిపోయింది. ఇల్లు అద్దెకిచ్చేశాను. ఆ తరువాత నాలుగేళ్ళకు నా కన్నివిధాలానచ్చిన మా వూరి అమ్మాయినే పెండ్లాడాను. నేను కోరుకున్న లక్షణాలన్నీ ఆ అమ్మాయిలో ఉన్నాయి.

మళ్ళీ యిన్నాళ్ళకి నా యిల్లు బాగు చేయించా లనే వుద్దేశంతో యీ వూరు వచ్చాను. లెక్క పెట్టడానికి పదిహేనేళ్ళయినా నాకు మాత్రం గిర్రున తిరిగినట్లే వున్నాయి రోజులు.

ఇల్లు రిపేరు చేయించటమూ అయింది. రేపు ఫస్టునుండీ యింకొకరికి అద్దెకు యివ్వ టమూ అయింది. యిహ బయలుదేరివెళ్ళాలి. అక్కడ నా భార్య ఎదురుచూస్తూ వుంటుంది. ఆ వుద్దేశంతోనే తెల్లవారు ఝామునేలేచి, బయల్దేరుతూ కిటికీలోంచి పార్కులోకి చూశాను అలవాటు కొద్దీ, అప్పుడే కన్పించాడు నల్లని పాంటూ, తెల్లనిషర్టూ వేసికొనివున్న ఆ వ్యక్తి, హఠాత్తుగా నాకు గతంగుర్తొచ్చింది, ఆ మిలటరీ మనిషే ఈ మధ్య వయస్కుడా? అయివుండవచ్చు. నాకోసారి ఆయనను కలవా లనిపించింది. వీలైతే ఆయన భార్యను కూడా చూడవచ్చు.

చకచకా తలదువ్వుకొని చొక్కా తగిలించు కొంటూ పార్కులోకి నడిచాను. వెళ్ళి అతని పక్కనకూర్చొని చూచాను. "ఓగాడ్!" అత నికి ఒక కాలులేదు, నల్ల పాంటులోంచి ఒక



**ధర్మరాజు**

పోలీసులు తరుముతుంటే వచ్చి ఇంట్లో దూరాడు దయానందం. భర్తను ఇంట్లో పెట్టి తలుపుకి అడ్డంగా నుంచుంది జానికమ్మ.

ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు, ఇద్దరు కానిస్టేబుల్స్ వచ్చారు దయానందం వివరాలడిగారు.

"మా వారు ఏతప్పూ ఎరగరు. ఆయన ధర్మరాజు లాంటివారు" అంది జానకమ్మ.

"అయితే నా అనుమానం కరెక్టే....మీ ఆయనే జూదగృహాలు నడుపుతున్నాడు" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

—టి. సత్యనారాయణ (అమలాపురం)

కాలు మాత్రమే నల్లని మేజోడుతో కన్పిస్తోంది. కింద గడ్డిమీద కర్రలు పడివున్నాయి. దేశం కోసం ఒకకాలుని త్యాగం చేసిన మహనీయుడాయన.

ఇద్దరు ఆడువారి మధ్య మాటలు కలవటం చాలా తేలిక. అదే ఇద్దరి మగవారి మధ్యయితే కష్టం.

డైరెక్టుగా విషయంలోకి దిగితే? అదే చేశాను. పలకరింపుగా నవ్వి.

"మీరు మిలటరీ రిటైర్డ్ అనుకుంటా!" అన్నాను.

చిన్నగా నవ్వాడు. "రిటైర్డ్ కాదు. డిశ్చార్జ్‌డ్. మీరీ వూరువారు కారనుకొంటానే" అన్నాడు.

"మావూరు ఇదేకానీ, నేనిక్కడుండటం లేదు".

"ఓహో" అన్నాడు.

"ఇప్పుడు మీరు...." ఆగాను నేను.

అర్థమయినట్లు నవ్వాడు. "ఊళ్ళో చిన్న పుస్తకాల షాపుంది. అదికాక కొద్ది పెన్షన్!" అన్నాడు.

"అయితేనేం లెండి. మీకు అన్నిటినీ మించిన మీ భార్య ఉన్నారు. మీరు అదృష్టవంతులు" అన్నాను.

మళ్ళీ నవ్వాడతడు "భలేవారు మీరు. నాకు పెళ్ళికాలేదు." నేను స్థాణువునయ్యాను. "అరవయ్యొయిదు యుద్ధమపుడు మీరు ఒక అమ్మాయిని ప్రేమించలేదూ? ఆమెనే పెండ్లాడతానని ప్రామిస్ చేయలేదూ?" అడిగాను నేను తీవ్రంగా. ఇతడే మోసం చేసి వుంటాడనుకొన్నాను.

"అవును" చెపుతున్నాడతను. "మీకిదంతా ఎలా తెలుసో తెలీదు నాకు. అయినా చెపుతున్నాను. ఆమెకు నా కుంటితనం చూచి అసహ్యం వేసింది. నా సంపాదన చూచి చులకన చేసింది. నన్ను చీదరించుకొని దూరంగా పోయింది" గట్టిగా అన్నాడతను. ఆవేశపడ్డాడు.

కానీ క్షణంలోనే తనని తాను సంబాళించుకొన్నాడు. "సారీ!" అన్నాడు.

నా నాడులు క్రుంగినాయి. నా ఆదర్శ ప్రేమికులు వారు. ఇలా అయింది ఆ ప్రేమ ఆ క్షణంలో నా భార్య గుర్తుకు రాకపోయినట్లయితే స్త్రీ జాతి మొత్తంమీద అసహ్యం వేసి ఉండేదనుకొంటా

వెళ్ళివస్తానని ఆయనతో చెప్పి బయలుదేరాను. నాలుగడుగులు వేశాక పిలిచి అడిగాడు. "ఏమండోయ్! మీ పేరు?"

నా పేరు చెప్పాను.

"ఆ!" ఆశ్చర్యపోయాడు. "ఇంటిపేరు?" అదీ చెప్పాను వెనుకకు దిరిగి.

"అదిగో ఆ కన్పిస్తున్న ఇల్లు మీదేనా?" అనడిగాడు. అతని ముఖంలో ఆశ్చర్యం కన్పిస్తున్నది.

"అవున"న్నాను నేను.

అతను లోలోపలే గొణుక్కున్నాడు. "అదృష్టవంతులు" అని.

అదృష్టవంతులు అన్నాడో దురదృష్టవంతులు అన్నాడో సరిగ్గా అర్థం కాలేదు.

అతను వూరువిడచిఎందుకు వెళ్ళిపోయాడో కూడా నాకు అర్థం కాలేదు.

నిజంగానే అర్థం కాలేదో, ఆత్మవంచన చేసుకుంటున్నాడో నాకు తెలియదు. ❋


## తెల్లమచ్చలు

మా వ్యక్తిగా బ్యూటీ తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును

## తెల్ల వెంట్రుకలుండవు

'పొగడడం మాకు ఇష్టంలేదు కాని మా 'కేశరంజన్' ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12. 3 Phials 30/-.

SHYAM AYURVED BHAVAN (5)
P.O. Katri Sarai (Gaya)



